

'కాపు నేస్తం' నిధులు జమ

ప్రజాశక్తి-నెల్లూరు: వైఎస్ఆర్ కాపు నేస్తం పథకం ద్వారా జిల్లాలోని కాపు, బలిజ, ఒంటరి తెలగ కులాలకు చెందిన 6,919 మంది లబ్ధిదారుల వారి బ్యాంకు ఖాతాల్లో రూ.10.38 కోట్ల నగదును ప్రభుత్వం చేసిందని జెడిపి చైర్మన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. శనివారం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నాల్గో విడతగా నిధులను తూర్పు గోదావరి జిల్లా, నిడదవోలు నుండి బటన్ నొక్కి ప్రారంభించారు. కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న జెడిపి చైర్మన్ ఆనం అరుణమ్మ పాల్గొని మాట్లాడారు. నగర మేయర్ పొట్లూరి స్రవంతి, జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్ మాట్లాడారు. ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ కె. వెంకట నారాయణ ముదిరాజ్, జంగం కార్పొరేషన్ చైర్ పర్సన్ వి. ప్రసన్న, బొందిలి కార్పొరేషన్ చైర్మన్ ఎస్. కిషోర్ సింగ్, ముస్లిం సంచార జాతుల కార్పొరేషన్ చైర్ పర్సన్ సయ్యద్ ఆసిఫా ఉన్నారు.

ఆకాశం వైపు ఆశగా..!

రైతులు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. మెట్ట ప్రాంతాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలకు సాగునీరు అందడం లేదు. జిల్లాలో సాధారణ వర్షపాతం 1080 మిల్లి మీటర్లు. ప్రతేడాది జిల్లాలో జూన్, జూలైలలో కొద్దిపాటి వర్షాలు రావాల్సి ఉంది. అక్టోబర్, సెప్టెంబర్, నవంబర్‌లలో అల్పపీడన రుతుపవనాలు వస్తాయి. అదే సమయంలో భారీ వర్షాలు, వరదలు వస్తాయి. జిల్లాలోని 38 మండలాల్లో అతితక్కువ వర్షపాతం నమోదైంది. 20 మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. మూడు మండలాల్లో అతిక్కువ నమోదైంది. 13 మండలాల్లో సాధారణ వర్షపాతం ఉంది. రెండు మండలాల్లో వర్షాలు సంవృద్ధిగా ఉంది. మెట్ట ప్రాంతాల్లో చినుకు జాడ లేకపోవడంతో నిమ్మ, పత్తి, పొగాకు, మొక్కజొన్న, మినుము పంటలు ఎండిపోతున్నాయి. అధికారులకు గ్రామీణ ప్రాంతాల్లో రైతులు విజ్ఞప్తి చేస్తున్నా పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి..

- 20 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు
- ప్రభుత్వం మొద్దునిద్ర
- అడుగంటిన భూగర్భ జలాలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

జిల్లా రైతాంగం వర్షాలు కోసం ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం ఆశించిన స్థాయిలో వర్షాలు పడకపోవడంతో జిల్లాలోని అనేక మండలాల్లో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. రుతుపవనాలు ఆస్యంగా కావడంతో నెల్లూరు జిల్లాలో రైతుల పంటలు ఎండిపోతున్నాయి. బోర్లు ఎండిపోతున్నాయి. వేలాది రూపాయలు ఖర్చుచేసి వేసిన బోర్లు 150 అడుగులకు వెళ్లినా నీటి మట్టం పడిపోయింది. జిల్లాలోని ఆత్మకూరు, వింజమూరు, ఎఎస్‌పేట, కనిగిరి, దుత్తలూరు, సీతారామపురం, వలేటివారిపాళెం, మండలాల్లో తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది. జిల్లాలో సాధారణ వర్షపాతం 1080 మిల్లీమీటర్లు, 38 మండలాలు ఉన్నాయి. వీటిలో 13 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. వలేటివారి పాళెంలో -66.9 శాతం , వింజమూరు -68. శాతం, వరికుంటపాడు -78.8 : తీవ్రమైన పరిస్థితులున్నాయి. కేవలం రెండు మండలాల్లో మాత్రమే కందుకూరు, ఉలవపాడులో మాత్రమే ఎక్సెస్ వర్షపాతం నమోదైంది. నెల్లూరు జిల్లాలో అక్టోబర్, సెప్టెంబర్‌లలో వర్షాలు వస్తాయి. జూన్‌లో వర్షాలు కురిస్తే, తాగు, సాగునీటికి ఇబ్బం దులు లేకుండా సజా వుగా సాగిపోతుంది. సోమశిల, కండలేరు, ప్రాజెక్టుల పరిధిలో కాలువల పారుదల ఉండడంతో ఆయా ప్రాంతాల్లో మాత్ర మే భూగర్భ జాలాలు కనిపిస్తున్నాయి. మిగిలిన చోట్ల భూగర్భ జలాలు అడుగంటిపోయాయి.

ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు	
ఎక్కువ వర్షపాతం	11.4 మిమి
తక్కువ వర్షపాతం	0.6 మిమి
వర్షాలు కురిసిన మండలాలు	-9
వర్షాలు లేని మండలాలు	-29
ఏడాది వర్షపాత వివరాలు	
ఎక్కువ వర్షపాత మండలాలు	- 2
సాధరణ వర్షపాతం	- 13
అతితక్కువ వర్షపాతం	20
ప్రమాద స్థితిలో	-3

కరువు ఛాయలు భయం..!

జిల్లాలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలోని 20 మండలాల్లో తీవ్ర పరిస్థితులుండగా, వింజ మూరు, వరికుంటపాడు, వలేటి వారిపాళెం, ఆత్మకూరు, ఎఎస్‌పేట, మర్రిపాడు ప్రాంతాల్లో పంటలు ఎండి పోతు న్నాయి. నిమ్మ, పత్తి, మొక్కజొన్న, పొగాకు పంటలు నిలువునా ఎండిపోవడంతో రైతులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. ఎఎస్‌పేట మండలంలోని తాతిరెడ్డిపల్లి, జువ్వలగుంటపల్లి, హసనాపురం, వింజమూరు మండలం చంద్ర పడియాతోపాటు అనేక ప్రాంతాల్లో వేలాది ఎకరాలు నీరు లేకపోవడంతో ఎండిపోతున్నాయి. రైతులు ఏమీ చేయలేక. పొలాల్లోనే పంటలను వదిలేశారు. పశువుల మేతగా ఉపయోగపడుతోంది. రైతులకు లక్షల్లో నష్టం వస్తుంది. తాతిరెడ్డిపల్లి ఓ రైతు 9 ఎకరాల్లో పంట సాగుచేశారు. 6 ఎకరాలు పత్తి, 3 ఎకరాల్లో మొక్క జొన్న పంట సాగుచేశారు. తొలుత వర్షాలు రావడంతో పంట దెబ్బతింది. తరువాత సాగుచేశారు. ప్రస్తుతం భూగర్భజలాలు అడుగంటి పోవడంతో పంట మొత్తం ఎండిపోయింది. సుమారు రూ.6 లక్షలు నష్టం జరిగింది. ఆత్మకూరు మండలంలోని పమిడిపాడు గ్రామంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నిమ్మకు నీరు అందకపోవడంతో చెట్లు ఎండిపోయాయి. రైతులు వాటిని వదిలేశారు. అక్టోబర్, సెప్టెంబర్‌లలో వర్షాలు కురువకపోతే కరువు పరిస్థితులు ఎదుర్కోనున్నారు. పెద్ద ఎత్తున పంట నష్టపోయిన స్థానిక రైతులు సచివాలయాలకు వెళ్లి తమ పంట నష్టం గురించి చెబుతున్నారు. రైతు కేంద్రాలకు వెళ్లి తమ బాధలు చెడుతున్నా కింద స్థాయి ఉద్యోగులు, అధికారులు పట్టించుకోడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

వింజమూరు మండలం చంద్రపడియలో ఎండిన నిమ్మతోటలు

ఎఎస్‌పేట మండలం తాతిరెడ్డిపల్లిలో ఎండిపోయిన పత్తి పంట

వింజమూరులో మొక్కజోన్న ఎండిన దృశ్యం

దేశ సంపద కార్పొరేట్లకు ధారాదత్తం

సిఐటియు జాతీయ అధ్యక్షురాలు కె.హేమలత

ప్రజాశక్తి-నెల్లూరు : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధా నాల వల్ల దేశంలోని రైతులు, కార్మికులు తీవ్రంగా నష్ట పోతున్నారని, దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే పరిస్థితులు నెలకొన్నాయని సిఐటియు, సిడబ్ల్యూఎఫ్ఐ జాతీయ అధ్యక్షురాలు కె.హేమలత విమర్శించారు. శనివారం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో సిడబ్ల్యూఎఫ్ఐ 69వ ఆల్ ఇండియా వర్కింగ్ కమిటీ రెండో రోజు సమావేశాలు కొన సాగాయి. ఈ సమావేశాలకు హాజరైన ఆమె విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కె.హేమలత మాట్లాడుతూ భవన నిర్మాణ రంగం కార్మికుల సమస్యల పరిష్కారానికి నిర్వహించాల్సిన ఉద్యమాలకు సంబంధించిన కార్యాచరణ రూపొం దించడం, భ.ని.రంగం కార్మికులను చైతన్య పరచడం వంటి అంశాలపై చర్చలు నిర్వహించామన్నారు. భవన నిర్మాణ రంగంలో లక్షలాది మంది కార్మికులు పనిచేస్తు న్నారన్నారు. ఒక భాగం సెల్ఫ్ ఎంప్లా యిడ్‌గా ఉంటూ చిన్న చిన్న పనులు (ఇళ్ల నిర్మాణం) ఇతర పనులు చేస్తున్నారన్నారు. సంఘటిత క్షేత్రంలో లక్షల మంది కార్మికులు పెద్ద పెద్ద ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో పనిచేస్తున్నారన్నారు. చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నిధులు, సంక్షేమ బోర్డు సౌకర్యాలు అందుతున్నప్పటికీ , ఇతర సౌకర్యాలు లభించడం లేదన్నారు. రైల్వే ప్రాజెక్టు, విద్యుత్ ప్రాజెక్టులు, జాతీయ రహదారుల నిర్మాణ పనులకు ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. పెద్ద పెద్ద కాంట్రాక్టర్లు, ప్రభుత్వం రంగంలో కూడా ఈ నిర్మణ పనులు జరుగుతున్నాయని, ఇక్కడ పనిచేస్తున్న కార్మికులకు చట్టాలు వర్తిస్తాయని, అయితే ఆ చట్టాలు అమలు కావడం లేదన్నారు. ముఖ్యంగా ప్రావిడెండ్ ఫండ్,కనీస వేతనాలు, ఈఎస్ఐ అమలు కావడం లేదన్నారు.కంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల కార్మికులపై దాడులు పెరుగుతున్నాయని, కనీస వేతనాలు అమలు కావడం లేదని, ధరలు పెరుగుతున్నప్పటికీ కార్మికుల వేతనాల్లో పెరుగదల కనిపించడం లేదన్నారు. నిరుద్యోగం అధికంగా పెరిగిపోతుందని, దారిద్యం పెరిగిపోతుందన్నారు. వీటి పరిష్కారానికి కేంద్రం తీసుకోవాల్సిన చర్యలు తీసుకోవడం లేదన్నారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు కు సంబంధించిన యాక్టు సక్రమంగా అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వం నిర్మాణ రంగం నుంచి సెస్స్ వసూలు సక్రమంగా నిర్వహించడం లేదని, సెస్స్ ద్వారా వచ్చిన నిధులను నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమానికి వినియోగించకుండా ఆ నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు దారి మళ్ళిస్తున్నాయన్నారు. ఏపిలో ఇదే విధంగా జరుగుతున్నట్లు నివేదికలు అందుతున్నాయన్నారు. కేంద్రం 29 కార్మిక చట్టాలను కుదించి 4 లేబర్ కోడ్లుగా చేసిందని, నేటి వరకు ఆ కోడ్లు అమలు జరగలేదని, అవి అమలు జరిగితే కార్మికులపై మరింత భారాలు మోపబడతాయన్నారు.ఈ సదస్సు నుంచి ధరలు తగ్గించాలని, ఉద్యోగావకాశాలు కల్పించాలని, రైతుల సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్లతో రాబోవు రోజుల్లో ఆందోళన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రమణరావు, జిల్లా అధ్యక్షులు ఛాన్‌బాషా,సిఐటియు నాయకులు కెసి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కె హేమలత

రాష్ట్రంలో నియంతృత్వపాలన

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి-నెల్లూరు : అంగన్‌వాడీలు, ఆశాలు, సర్పంచ్‌లు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న నిరసనలను పోలీసుల సహాయంతో భగ్నం చేస్తూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఒక నియంతృత్వపాలన సాగిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పేర్కొన్నారు. నగరంలో జరుగుతున్న అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర నిర్మాణ మహాసభలకు హాజరైయ్యేందుకు శనివారం విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు రాజ్యాంగేతర పద్ధతులను అనుసరిస్తూ, ఒక అరాచక పరిపాలన సాగిస్తున్నాయన్నారు. అధికారం శాశ్వితం కాదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పెద్దల మద్దతుతోనే రాష్ట్రంలో వైసిపి నాయకులు దుర్మార్గంగా, అరాచకంగా వ్యవహరిస్తున్నారని, ఇది టిడిపి, జనసేన నాయకులు గుర్తించాలన్నారు. ప్రధాని నరేంద్రమోడి, హెూంశాఖ మంత్రి అమిత్‌షా ఇద్దరి సహకారంతోనే రాష్ట్రంలో వైసిపి దుర్మార్గమైన పాలన సాగిస్తుందన్నారు.గతంలో ఎంతో మంది ముఖ్యమంత్రులు, ప్రధాన మంత్రులు పరిపాలన, నేటి ప్రభుత్వ పాలనలు చూస్తే రాచరికంలో ఉన్నామా.. ప్రజాస్వామపాలనలో ఉన్నామా అన్న అనుమానం వచ్చే పరిస్థితి క్లీయర్‌గా కనిపిస్తుందన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఏమాత్రం ప్రతి పక్షాలను సహించే పరిస్థితి కనిపించడం లేదని, ప్రతిపక్షాలను కించపరిచే విధంగా ప్రధాని వ్యవహరి స్తున్నారన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాల కొండయ్య , నగర కార్యదర్శి అరిగెల నాగేంద్ర సాయి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కె రామకృష్ణ

ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు : కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపి ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్పు చేసి కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తుందని, ఈ నేపథ్యంలో ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకొనేందుకు ట్రేడ్ యూనియన్లు ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. శనివారం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ 44 వసంతాలు పూర్తి చేసుకొని 45వ వసంతంలో అడుగుపెడుతున్న నేపథ్యంలో నగరంలోని ప్రధాన ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ కార్యాలయంలో రక్తదాన శిబిరం, దంత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని సిఐటియు జాతీయ అధ్యక్షురాలు కె.హేమలత ప్రారంభించారు. ముందుగా ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్‌డబ్ల్యూఎఫ్ జెండాను ఆమె ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర డిప్యూటి జనరల్ మేనేజర్ కట్టా సుబ్రహ్మణ్యం, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.కృష్ణారావు, ఎ.వి.రామయ్య, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్.రాజశేఖర్, ఎ.క్రిష్ణయ్య, జిల్లా మహిళా కన్వీనర్ డి.రాజమ్మ, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ సింధూజ, అనిత ఉన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు : స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ 45వ వ్యవస్థాపక దినోత్సవం కందుకూరులో కె ప్రవీణ్ అధ్యక్షతన శనివారం జరిగింది. డిపో కార్యదర్శి రమణయ్య జెండా ఆవిష్కరణ చేశారు. కార్మికులును ఉద్దేశించి రమణయ్య మాట్లాడుతూ ఐక్య కార్యాచరణతో అన్నీ సంఘాలు కలిసి ముందుకు వెళ్ళాలని సూచించారు. సిఐటియు పట్టణ సహాయ కార్యదర్శి షేక్. గౌస్ బాషా మాట్లాడుతూ ఐక్యతా నినాదంతో ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆవిర్భవించిందన్నారు. సిఐటియు రూరల్ కార్యదర్శి జివిబి కుమార్ గతం లో జరిగిన ఐక్య పోరాటాలు గుర్తు చేశారు. కిరణ్ బాబు,మాలకొండయ్య, రబ్బానీ, వేమూరి వేంకటేశ్వర్లు, బ్రహ్మ నాయుడు , కోటేశ్వర రావు ఉన్నారు.

ఇంటింటా సర్వే

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని మాచవరం గ్రామంలో శనివారం జగనన్నఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఇంటింటి సర్వేను ఇన్‌చార్జ్ ప్రత్యేక ఉప కలెక్టర్ పద్మావతి,డిప్యూటీ డీఎంహెచ్వో ప్రియంవద,డిఎల్ పివో పద్మ,ఎంపిడీఓ విజయ్ శేఖర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా గ్రామంలో పిహెచ్ సి వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు నిర్వహిస్తున్న సర్వే ను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

'ప్రకాశం'లో ఇంజినీర్స్ డే..

ప్రజాశక్తి-కందుకూరు : ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఇంజనీర్స్ డే వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. చంద్రయాన్ -3 ప్రయోగం విజయవంతం అవడంతో ప్రకాశం విద్యార్థులలో చంద్రయాన్ -3 రోవర్ లాండర్ పనితీరు ఎలా ఉంటాయో ఆసక్తి నెలకొంది. స్ఫూర్తి పొందిన ప్రకాశం ఐటీటెక్ (ఈ.ఈ.ఈ) రెండో సంవత్సరం విద్యార్థులుఉత్సాహంగా చంద్రయాన్ 3 ల్యాండర్ , రోవర్ యొక్క నమూనాను తయారు చేశారు. ఇంజనీర్స్ డే సందర్భంగా నమూనాను ప్రదర్శించారు. ఈవేడుకల్లో కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చంద్రయాన్ 3 నమూనా ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ హరిబాబు, ఫస్ట్ ఇయర్ హెచ్.ఓ.డి డాక్టర్ సురియ, డాక్టర్ శైలేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు బాల బ్రహ్మాచారి, సులోచన ,హిమబిందు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎకు అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మండల వైసిపి అధ్యక్షులుగా విక్కిరాల పేట గ్రామానికి చెందిన గంగవరపు వెంకటరావు నియ మితులయ్యారు. శనివారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ఎంఎల్‌ఏ మాను గుంట మహీధర్ రెడ్డిని వెంకట్రావు, మండల వైసిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంఎల్‌ఏ మహీధర్ రెడ్డి మాట్లాడుతూ పదవి అనేది అలంకారం కాదని, బాధ్యత అన్నారు. అందరిని కలుపు కుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. వెంకటరావు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అందర్నీ కలుపుకొని సమన్వయంతో కృషి చేస్తానన్నారు. తనకు మండల అధ్యక్ష పదవి ఇచ్చినందుకు పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, ఎంఎల్‌ఏ మానుగుంట మహీధర్ రెడ్డికి వెంకట రావు ధన్యవాదాలు తెలిపారు. సర్పంచులు కుమ్మర బ్రహ్మయ్య, ఆవుల మాధవరావు ,జెసిఎస్ మండల కన్వీనర్ చీమల వెంకట రాజా, జడ్పిటిసి ప్రతినిధి తొట్టెంపూడి శ్రీనివాసులు ,ఎంపీపీ ప్రతినిధి ఇంటూరి మాధవరావు, తోకల కొండయ్య, పెంచల రెడ్డి, అల్లం రాధయ్య, కొత్తపల్లి బ్రహ్మయ్య, మంగాపతి ఉన్నారు.

కొనసాగుతున్న టిడిపి దీక్షలు

ప్రజాశక్తి-కందుకూరు : నారా చంద్రబాబు నాయుడు అరెస్టు సరికాదంటూ వైసిపి కార్యకర్తలే చర్చించు కుం టున్నారని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ, కందు కూరులోని పార్టీ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం కూడా కొనసాగాయి. నాలుగో రోజు దీక్షలో లింగసముద్రం మండలానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దీక్షలో పాల్గొన్న ఇంటూరి నాగేశ్వరరావు మాట్లా డుతూ, చంద్రబాబు నాయుడుకి పార్టీలకతీతంగా మద్దతు ప్రకటిస్తున్నారని, ఎక్కడ చూసినా వివిధ వర్గాల ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలియ జేస్తున్నారన్నారు. లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, విశ్వనాథపురం సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, లింగసముద్రం మండల నాయకులు గాలంకి ప్రసాద్, పూరిమిట్ల మాల్యాద్రి, అడపా రంగయ్య, అడపా నరసయ్య, మద్దెల రామారావు, నీలం బ్రహ్మారెడ్డి, బి కొండప నాయుడు, ముప్పరాజు లక్ష్మీనరసింహం, ఉన్నం వీరాస్వామి, సోంపల్లి మనోహర్, కిలారి కొండయ్య, పొంకం బ్రహ్మయ్య, ఎన్ నారాయణ, ఉట్లపల్లి మాధవరావు, ఉన్నారు.

కందుకూరు : నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ, ఆయనకు మద్దతుగా ఐటీ ఉద్యోగులు కందుకూరులో శనివారం రాత్రి క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా నాగేశ్వరరావు ఐటీ ఉద్యోగులు కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కాగడాలు, క్యాండిల్స్ పట్టుకొని నినాదాలు చేసుకుంటూ పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఐటీ ఉద్యోగులు మాట్లాడుతూ ఈరోజు కొన్ని కోట్ల మంది ఐటి రంగంలో స్థిరపడటానికి ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందడానికి చంద్రబాబు నాయుడు కారణమన్నారు.బాబు అరెస్టుతో ఆవేదన చెంది రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారన్నారు. జగన్ ఇకనైనా బుద్ధి తెచ్చుకొని, చంద్రబాబు నాయుడు విషయంలో తప్పు సరిదిద్దుకోవాలని హెచ్చరించారు.



మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వైద్యులు

'మెడికవర్'కు అరుదైన గుర్తింపు

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని మెడికవర్ వైద్యశాలకు అరుదైన గుర్తింపు లభించిందని, మూడు ఏళ్లలో వెయ్యికి పైగా గుండె ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేశామని ఆ వైద్యశాల కార్డియాక్ సర్జన్ డాక్టర్ లోకేశ్వర్‌రావు తెలిపారు. శనివారం మెడికవర్ వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన పేర్కొన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ లో జరిగిన మీడియా సమావేశంలోఆయన మాట్లాడుతూ మెడికవర్ హాస్పిటల్స్ యాజమాన్యం, సహకారంతో , వారిచ్చిన ప్రోత్సాహంతోనే ఇన్ని ఆపరేషన్లు విజయవంతంగా చేయగలిగాం అన్నారు. మెడి కవర్ హాస్పిటల్స్ వైస్ ప్రెసిడెంట్ మహేశ్వర్ రెడ్డి ఆద్వర్యంలో వేయి బైపాస్ సర్జరీ లు విజయవంతంగా పూర్తి చేసిన కార్డియాక్ సర్జన్ డాక్టర్ లోకేశ్వర్ రావు ను ప్రత్యేకంగా శాలువాతో సత్కరించారు.డాక్టర్ బాలకష్ణ, డాక్టర్ జయరాం లను అభినందించారు.ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 1000 గుండె ఆపరేషన్లు చేసిన వైద్య సిబ్బంది సేవలను ప్రశంసించారు. అంతేగాక కేక్ కట్ చేసి ఇందుకు సంబంధించిన బ్రోచేర్ విడుదల చేశారు . ఈ కార్యక్రమంలో , సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి,కాన్సర్ హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ బిందు రెడ్డి,మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శేఖర్ ,హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కందుకూరు వైసిపి అభ్యర్థి మహీధర్‌రెడ్డి..

సంకేతాలిచ్చిన 'వేమిరెడ్డి'



ప్రజాశక్తి-కందుకూరు : వచ్చే శాసనసభ ఎన్నికలకు వైసిపి కందుకూరు నియోజకవర్గ అభ్యర్థిగా తిరిగి మానుగుంట మహీధర్ రెడ్డి ఖరారు అయినట్లే. మానుగుంట మహీధర్ రెడ్డి ప్రస్తుతం శాసనసభ్యుడు. ఆ పార్టీ అధిష్టానం మానుగుంటను రెండోసారి అభ్యర్థత్వాన్ని ఇప్పుడు అధికారికంగా ప్రకటించకపోయినప్పటికిఈ ఆయనే ఎన్నికల బరిలో ఉంటారని పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాటల ద్వారా స్పష్టమైంది. నెల్లూరు లోక్‌సభ సభ్యుడు ఆదాల ప్రభాకర్ రెడ్డిని అధిష్టానం ఇప్పటికే నెల్లూరు రూరల్ శాసనసభ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా నియమించింది. వచ్చే శాసనసభ ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి పోటీకి పార్టీ అధిష్టానం ఆదాల ప్రభాకర్ రెడ్డిని ఎంపిక చేసింది. నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రస్తుత శాసనసభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని టిడిపిలోకి వెళ్లారు. ఈ నేపథ్యంలో ఆదాలకు బదులు ఈసారి లోక్‌సభ ఎన్నికల బరిలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని దింపాలని పార్టీ నిర్ణయించింది. ఈ విషయాన్ని పార్టీ అధికారికంగా ఇంకా ప్రకటించకపోయినప్పటికీ వేమిరెడ్డికి ఈ మేరకు స్పష్టమైన సంకేతాలిచ్చింది. దీంతో నెల్లూరు లోకసభ నియోజకవర్గంలో భాగమైన కందుకూరుకు ఆయన శుక్రవారం వచ్చారు. మహీధర్ రెడ్డితోకలిసి విలేకర్లతో మాట్లాడారు. కందుకూరు నుంచి మహీధర్‌రెడ్డి, నెల్లూరు లోక్‌సభ నుంచి తాను పోటీ చేస్తామని, ఇద్దరినీ గెలిపించాలని ఆ సమావేశంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రజలను కోరారు. అధిష్టానం ఇచ్చిన సంకేతాల మేరకే మహీధర్‌రెడ్డి పోటీ విషయాన్ని కూడా వేమిరెడ్డి బహిరంగ చెప్పారు. వాస్తవానికి మహీధర్ రెడ్డికి మళ్లీ అభ్యర్థిత్వం లభిచడంపై కందుకూరు నియోజకవర్గంలోని కార్యకర్తల్లో ఎవరికీ సందేహాలు లేవు. మానుగుంట మహీధర్ రెడ్డి కందుకూరు నియోజకవర్గ రాజకీయాల్లో యోధుడు. ఈ నియోజకవర్గం నుంచి ఆయన ఇప్పటివరకు నాలుగు సార్లు శాసనసభకు ఎన్నికయ్యారు. 1989 శాసనసభ ఎన్నికల బరిలో నిలవడంతో రాజకీయ ప్రవేశం చేసిన మహీధర్ రెడ్డి 2014 తప్ప అన్నిసార్లు ఈ నియోజకవర్గంలో నుంచి పోటీ చేశారు. తొలినాళ్లలో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికైన మహీధర్ రెడ్డి 2019లో వైసిపిలో చేరారు. పార్టీ కార్యకర్తలు మహీధర్ రెడ్డి నాయకత్వాన్ని బలంగా కోరుకున్నప్పటికీ అక్కడక్కడ కొద్దిపాటి వ్యతిరేకతలు లేకపోలేదు. శాసనమండలి సభ్యుడు తూమాటి మాధవరావు అనుచరులు తమ నాయకుడికే శాసనసభ అభ్యర్థిత్వం లభించాలని కోరుకుంటున్నారు. అయితే నియోజకవర్గంలో తూమాటి మాధవరావు అనుచరుల సంఖ్య నామమాత్రం. 2019 ఎన్నికలకు ముందు వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా తూమాటి మాధవరావు పనిచేశారు. శాసనసభ ఎన్నికల బరికి ఆయన సమ్మర్థత సరిపోదనే ఉద్ధేశ్యంతో పార్టీ అధిష్టానం చివరి దశలో మహిధర్ రెడ్డిని ఆహ్వానించి అభ్యర్థిత్వం కట్టబెట్టింది. అందుకు బదులుగా ఆ తర్వాత తూమాటి మాధవ రావును స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి శాసనమండలి సభ్యుడిగా ఎన్నిక చేయించింది. అయినా అప్పుడప్పుడు తూమాటి, మహీధర్ రెడ్డి నాయకత్వంపై కొన్ని ఆరోపణలు చేస్తున్నప్పటికీ అధిష్టానం వాటిని పరిగణంలోకి తీసుకోవడం లేదు. ఈ నియోజకవర్గంలో వైసిపి నడిపిన గత రాజకీయాలను గమనిస్తూ వస్తున్న కొందరు మళ్లీ మహీధర్ రెడ్డి కే పార్టీ అభ్యర్థత్వం లభిస్తుందా అని అనుమాన పడుతూ వచ్చారు. వైసిపి ఆవిర్భావం తర్వాత ఆ పార్టీ రాజకీయాలను ఉమ్మడి ప్రకాశం జిల్లా కు చెందిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి బంధువు శాసించేవారు. ఆయన అప్పట్లో కందుకూరు నియోజకవర్గ వైసిపి రాజకీయాలను తీవ్ర ప్రభావితం చేసిన బుర్ర మధుసూదన్ యాదవ్‌ను చివరి నిమిషంలో కందుకూరు నియోజకవర్గం నుంచి కనిగిరి నియోజకవర్గానికి పంపించారు. కందుకూరు అభ్యర్థత్వాన్ని మాజీ శాసన సభ్యుడు పోతుల రామారావుకు ఇప్పించారు. పోతుల రామారావు ఆ ఎన్నికల్లో గెలిచినప్పటికీ ఆ తర్వాత టిడిపిలోకి ఫిరాయించారు. అప్పట్లో ఉమ్మడి జిల్లా వైసిపిలో రాజకీయ చక్రం తిప్పిన నాయకుడికి ఇప్పుడు పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడం లేదు.

పరిశోధనలపై దృష్టిసారించాలి

ప్రజాశక్తి-కందుకూరు : కంప్యూటర్ సైన్స్ విభాగంలో సైబర్ సెక్యూరిటీ(సిఎస్) విద్యార్థులు ప్రత్యేకతను చాటేందుకు కృషి చేయాలని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య ఉద్భవించారు. ఇంజనీర్స్ డే సందర్భంగా సి.ఎస్ విద్యార్థులు శనివారం కరస్పాండెంట్ కు శుభాకాంక్షలు తెలిపారు. సైబర్ సెక్యూరిటీ (సిఎస్)ప్రస్తుతం సమాజంలో కీలక ప్రాముఖ్యతను సంతరించుకున్న విషయాన్ని గుర్తు చేశారు. హెచ్.ఓ.డి రాయుడు మాట్లాడుతూ ప్రత్యేక సాఫ్ట్ వేర్ అవసరమని, త్వరలో ఇన్స్టాల్ చేసి విద్యార్థులను దానిపై పనిచేసేలా మార్పులు చేస్తామని పేర్కొన్నారు. పరిశోధనకు పూనుకోవాలి సి.ఎస్ బ్రాంచి విద్యార్థులకు అవసరమైన మౌలిక వనరులపై ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని డైరెక్టర్ డాక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ సూచించారు. సిఎస్ఇ అన్ని విభాగాల అకడమిక్ టాపర్స్ గా నిలిచిన అపర్ణ, వినీల,భూమిక, సూర్య మణి, అమూల్య, కవిత, చందు, సంపత్, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

మంచినీటి ట్యాంకులను శుభ్రపరచాలి

రాపూరు : రాపూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ అప్పాజీ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపిడిఓ అప్పాజీ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీ నుంచి జరిగే జగనన్న వైద్య సురక్ష కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని, వాటర్ ట్యాంకులను పరిశుభ్రం చేయాలన్నారు. టిటిడి కళ్యాణ మండపం నిర్మాణాన్ని ప్రతిపాదనలు పంపుతానని సర్వసభ్య సమావేశం తీర్మానం చేశారు. ఎంపిపి ప్రసన్న ఎంపి టిసిలు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

మండల వైసిపి కన్వీనర్‌గా దయాకర్ రెడ్డి

రాపూరు : రాపూరు మండల వైసిపి మండల కన్వీనర్‌గా పాపకన్ను దయాకర్‌రెడ్డిని నియమిస్తూ వైసిపి కేంద్ర కార్యాల యం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. దీంతో రాపూరు మం డలంలోని వైసిపి నాయకులు, పాపకన్ను కుటుంబ అనుచరగణం సంబరాలు జరుపుకుంటోంది. ఈ సందర్భంగా ద యాకర్ రెడ్డి మాట్లాడుతూ రాపూరు మండలంలోని నాయకత్వాని ఒక్క గొడుగు కిందకు చేర్చి ఎన్నికల్లో వైసిపి గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

ఘనంగా కళ్యాణ మహోత్సవం

ప్రజాశక్తి -రాపూరు : మండలంలోని పెంచలకోన క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి నిజరూప దర్శనం,అభిషేకాలు, కళ్యాణ మహో త్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వ హణ అధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది జరగకుండా సౌకర్యాలు కల్పించారు.

బాంబు బెదిరింపు కాల్ చేసిన వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-నెల్లూరు : ఈ నెల 4వ తేదిన ప్రధాన రైల్వే స్టేషన్ ఒకటో నెంబరు ప్లాట్‌ఫారంలోని ప్రయాణికులు వేచియుండే గదిలో బాంబు ఉన్నట్లు 112కి బెదిరింపు కాల్ చేసిన ఏఎస్‌పేట, పెద్దాభిపురం ప్రాంతానికి చెందిన యజ్జగిరి వెంగళరావును రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం నగరంలోని రైల్వే పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మీడియాకు వివరాలు వెల్లడించారు.

నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని రంగనాయకులపేట పెన్నా బ్యారేజీ వద్ద నగర శాసనసభ్యులు డావపి.అనీల్‌కుమార్ అధికారులతో కలిసి గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించి, నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోనే కాకుండ చుట్టుపక్కల నుంచి ఈ ప్రాంతానికి వచ్చి గణేష్ నిమజ్జన కార్యక్రమాలు చేస్తుంటారని, ఈ ఏడాది ఇరుగాళమ్మ గుడి వద్ద గణేష్ ఘాట్‌లో నిర్వహిస్తున్న ఏర్పాట్లతో పాటు ఈ ప్రాంతంలో కూడ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండ అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. డిప్యూటీ మేయర్ ఎం.డి. ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్లు ఉన్నారు.

సచివాలయంలో తనిఖీ

నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్దేశించిన"జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమాన్ని సచివాలయాల పరిధిలో పటిష్టంగా అమలు చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ కార్యదర్శులను ఆదేశించారు. నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక 42/2, 48/3 చిన్న బజార్ -1 , 2, 48/1, 48/2 కోటమిట్ట - 1, 2 వార్డు సచివాలయాలను కమిషనర్ వికాస్ మర్మత్ శనివారం తనిఖీ చేశారు. సచివాలయాలలోని ఇన్స్పెక్షన్ రిజిష్టరు, నోటీసు బోర్డు, హాజరు రిజిస్టరు పరిశీలించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-మర్రిపాడు

అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుందని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని నందవరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన ప్రతి గడపకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు తెలిపిన సమస్యలను ఆయా శాఖల అధికారులకు తెలిపి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందవరం సచివాలయం పరిధిలో ఇప్పటి వరకు రూ.18కోట్ల మేర అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందజేశామ న్నారు. గత ప్రభుత్వంలో 10 శాతం కూడా అంద జేయలేదన్నారు. సచివాలయం, వలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు చేసిన అనంతరం ప్రతి ఇంటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేసినట్లు తెలి పారు. నియోజకవర్గ ప్రజలకు ఎంతో అవసరమైన హైలెవల్ కెనాల్ నిర్మాణం విషయం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో రెండు సంవత్సరాల కాలంలో దానిని పూర్తి చేస్తామన్నారు. భూసేకరణ, నష్టపరిహారం

ఎంఎల్ఎ హారతిలిస్తున్న మహిళలు

తదితర పనులన్నీ పూర్తి చేస్తామన్నారు. నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే రెండుమార్లు కలెక్టర్‌ను కలిసి సమీక్షలు నిర్వహించామని, దాని ద్వారా 26 వేల నోషనల్ ఖాతాల సమస్యలతో పాటు 8వేల సాదాబైనామా కేసులు పరిష్కారమయ్యాయని తెలిపారు. 7 వేల చుక్కల భూముల సమస్యలను పరిష్కరించేందుకు రెండవ విడత కూడా సిద్ధం చేసినట్లు వివరించారు. రానున్న 2, 3 నెలల వ్యవధిలో రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. పారిశ్రామికంగా ఆత్మకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని, బద్వేల్‌లోని సెంచూరియన్ ప్లైవుడ్ కంపెనీ ప్రతినిధులతో మాట్లాడడం జరిగిందని, నియోజకవర్గ యువతకు 500 మందికి ఉద్యోగాలు ఇస్తామని తెలిపార న్నారు. నవంబర్ 2న జాబ్‌మేళా సైతం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. నారం పేటలో త్వరలో పరిశ్రమ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. నవంబర్ 12న రైతుసదస్సు నిర్వహించి నియోజకవర్గంలో రైతులకు లాభాయక వ్యవసాయంపై నిపుణుల ద్వారా శిక్షణ అందించే విధంగా, వారిని మరింత ప్రోత్సహించే విధంగా ఈ సదస్సు నిర్వహిస్తా మన్నారు. నందవంలో పర్యటించిన ఎమ్మెల్యే మేకపాటి వైఎస్ఆర్ ఆసరా కింద రెండు గ్రూపులకు మంజూరైన నగదు చెక్కులను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన శ్రీ మహాలక్ష్మి గ్రూపుకు రూ.2.213 లక్షలు, లక్ష్మిదేవి గ్రూపునకు రూ.5.25 లక్షలు నగదు మంజూరు కావడంతో ఆ నగదు చెక్కులను ఎంఎల్ఎ వారికి అందజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బొర్రా వెంకట సుబ్బారెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీనివా సులు నాయుడు, మాజీ మండలాధ్యక్షుడు కోనంకి శ్రీనివాసులు నాయుడు, నందవరం సర్పంచ్ కుమారుడు రామ్మోహన్, ఒంటెద్దు కష్ణారెడ్డి ఖాదర్ బాషా, అల్లంపాడు గ్రామ సచివాలయ కన్వీనర్ మౌలాలి, పగల పాడు సర్పంచ్ చెవుల శ్రీనివాసులు యాదవ్, వైసీపీ నాయకులు రామకృష్ణారెడ్డి, బేరి రామ్మోహన్, పలు పంచాయతీల సర్పంచు లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

'ఎస్‌డబ్ల్యుఎఫ్'తోనే సమస్యలు పరిష్కారం

ఉదయగిరిలో...

ప్రజాశక్తి-ఉదయగిరి

కార్మిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేందుకు ఎస్‌డబ్ల్యుఎఫ్ ముందుందని నాయకులు పేర్కొన్నారు. శనివారం స్థానిక ఆర్‌టిసి డిపో ఎదుట ఎస్‌డబ్ల్యుఎఫ్ 45వ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పలువురు యూనియన్ నాయకులు మాట్లాడుతూ పోరాడితే పోయేదే ముంది బానిస సంకెళ్లు తప్ప.. మనమందరం ఐక్యమత్యంగా నిలబడి కలిసి పోరాటాలతోనే మన హక్కులు సాధించుకోవడానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉండాలన్నారు. అన్ని యూని యన్లు కలుపుకుపోయి సమస్యను పరిష్కరించు కునే అందుకే ఎస్‌డబ్ల్యుఎఫ్ ముందుందన్నారు. ప్రతి కార్మికులు ఐక్యత మన సమస్యలకు పరిష్కారమని అందుకు ప్రతి యూనియన్ నాయకులు ఐక్యం తథ్యమన్నారు. అనంతరం కార్మికులకు స్వీట్లు పంచిపెటారు. కార్యక్రమంలో రీజియన్ బాధ్యులు షేక్.యస్థాని బాషా, డిపో అధ్యక్ష కార్యదర్శులు బి.వెంకటే శ్వర్లు, ఎస్.రవి, కోశాధికారి వి.రవిబాబు, కమిటీ సభ్యులు షేక్.నజీర్ అహ్మద్, కె.మధుసూధన్, పి.ఎమ్. బాబు టి.క్రిష్టయ్య, ఇ.తిరుపతయ్య, ఇ.సురేష్ కుమార్, విజె శేఖర్, ఎస్.కోటయ్య, ఎన్ఎం యుఎ సభ్యులు ఎమ్.వెంకటేశ్వర్లు, షేక్.సలాం, సిసిఎస్ డెలిగేట్‌ఫణికుమార్, తదితరులున్నారు.

మాట్లాడుతున్న పి.పెంచలయ్య

ప్రజాశక్తి -కావలి : ఎపిఎస్ ఆర్‌టిసి కావలి డిపో ఆవరణంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆధ్వర్యంలో శనివారం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్.డబ్ల్యుఎఫ్) 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్య క్షులు వెంకయ్య ఎస్‌డబ్ల్యుఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. సభ్యులందరూ పతాక వందనం చేశారు. మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం సిఐటియు నాయకులు పి.పెంచల య్య మాట్లాడుతూ కార్మిక సమస్యల కోసం ఎస్‌డబ్ల్యుఎఫ్ అలుపెరుగని పోరాటం చేస్తుంద న్నారు. సదరు పోరాటాలకు సిఐటియు అండగా నిలుస్తుందని సందేశమిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు డి.ఆర్.రెడ్డి, మధు, రోశయ్య, అల్లాబాషా, కార్మికులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి : జగనన్న మనబడి నాడు-నేడు పనులను, మధ్యాహ్న భోజనాన్ని ఎంఇఒ-1 షేక్ మస్తాన్ వలీ పరిశీలించారు. శనివారం మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గంగిరెడ్డిపల్లి పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో జరుగుతున్న జగనన్న మనబడి నాడు-నేడు పనులు పరిశీలిస్తూ పనులలో నాణ్యమైన వస్తువులను వాడుతూ నాణ్యతతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జ్యోతి పాల్గొన్నారు.

తహశీల్దార్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-దగదర్తి : దగదర్తి తహశీల్దార్ లేకపోవడంతో డీటీ చెంచయ్యను ఇన్‌ఛార్జి తహశీల్దారుగా నియమించారు. ప్రభుత్వ అధికారులు దగదర్తి తహశీల్దారుగా టివిఎం కృష్ణ ప్రసాద్ నియమించడంతో శనివారం తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యలపై దృష్టి సారించి ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

ఆటలపోటీలకు ఎంపికలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని నరసాపురం ఎంవిఆర్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ సెలెక్షన్స్ అథ్లెటిక్స్, ఖోఖో పోటీలు శనివారం నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా మండల విద్య అధికారులు వెంకట్ నాయక్, సునీల్ కుమార్ విచ్చేసి ప్రారంభించారు. ఈ పోటీలకు మండలంలోని అన్ని పాఠశాల నుంచి 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, నరసాపురం గ్రామ సర్పంచ్ సురేంద్ర, మండలంలోని వివిధ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఆరోగ్, షేక్.ముజీర్, జ్యోతి, పల్లవి, రేణుక, హరి, ప్రసాద్, వెంకటకృష్ణ, సుందరబాబు, లక్ష్మణ్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఉదయగిరి జిల్లా సాధనకు కృషి చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి జిల్లా చేయడానికి తరుణమిదేనని శనివారం సీతారామపురం మండలం సంజీవరెడ్డి నగర్‌లో ఉద్యమ నేతలు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని విధాలుగా వెనుకబడిన ఉదయగిరి ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ఉదయగిరి జిల్లా ఏర్పాటే పరిష్కార మార్గమని జిల్లా సాధన కమిటీ అధ్యక్షులు డాక్టర్ కె.వేణుగోపాల్, షేక్.దస్తగిరి అహ్మద్, షేక్ ఖాదర్ బాషా పేర్కొన్నారు. నెల్లూరు ప్రకాశం, కడప జిల్లాల్లో 25 మండలాలతో కూడిన ప్రాంతం పూర్తిగా వెనుకబడి ఉందన్నారు. ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఎన్నికల్లో నేతల ముందు ఉదయగిరి జిల్లా ఏర్పాటును ప్రధాన డిమాండ్‌గా ఉంచుతామన్నారు. ఉద్యమ క్రమాన్ని వివరించారు. మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి ఈ ప్రాంతంలో జరగ లేదన్నారు. ప్రజలు డిమాండ్ చేస్తే ప్రభుత్వాలు దిగొస్తాయన్నారు. జిల్లా సాధనే మనందరి ఆశయం కావాలన్నారు. గ్రామ మహిళ నేత తమ్మిశెట్టి మహాలక్ష్మి మాట్లాడుతూ తమకు ఉదయగిరి జిల్లా కావాలని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాంను కోరినట్లు తెలిపారు. మాజీమంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి అంత్యక్రియలకు ఉదయగిరి వచ్చిన సందర్భంగా ఆయనను కోరినట్లు వెల్లడించారు. అందరి ఆకాంక్ష ఉదయగిరి జిల్లా సాధన కావాలని తన ఆవేదన వెలిబుచ్చారు. కార్యక్రమంలో దాదా సాహెబ్, రబ్బాని, తమ్మిశెట్టి వెంకట నారాయణ, ఇద్ర నరేష్, బండారు జక్రయ్య, వేముల రమేష్, తమ్మిశెట్టి మహాలక్ష్మి, గ్రామప్రజలు పాల్గొన్నారు.

పోషకాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని పెద్దిరెడ్డిపల్లి సెక్టార్ తిమ్మారెడ్డిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం బాలింతలకు, గర్భిణులకు, పోషణ పక్షాడ్‌లో భాగంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా తిమ్మారెడ్డి పల్లిలోని అంగన్‌వాడీ కార్యకర్త రజియా మాట్లాడుతూ బాలింతలు, గర్భిణులు, చిన్నారులు, కిశోర బాలికలు అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు తిరుపతమ్మ, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : మండలంలోని జిర్రావారిపాలెంలో గ్రామంలోని అంగన్‌వాడీ మెయిన్ సెంటర్‌లో ఎన్‌సికాలనీ అంగన్‌వాడీ సెంటర్‌లలో సూపర్‌వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం పోషణ మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గర్భిణులు, బాలింతలు హాజరయ్యారు. వారికి పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాల గురించి వివరించారు. కార్యక్రమంలో అశోక్, రామ్మోహన్, అంగన్‌వాడీ టీచర్ పైడి.శ్రీలక్ష్మి హెల్పర్లు పాల్గొన్నారు.

ముగిసిన సాఫ్ట్‌స్కిల్స్ శిక్షణ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం కో-ఆపరేటివ్ కాలనీలోని ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థినులకు గత ఆరు రోజులుగా సాఫ్ట్ స్కిల్స్‌పై ఇస్తున్న శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ టెక్నాలజీ అకాడమీ (ఎపిఐటిఎ) ఆధ్వర్యంలో మహీంద్రా ప్రైడ్ క్లాస్‌రూమ్ వారి సహకారంతో నాంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో 6 రోజుల పాటు జరిగిన శిక్షణా కార్యక్రమంలో ట్రైనర్ గణేష్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజకుమార్ చౌదరి మాట్లాడారు. కార్యక్రమంలో ఎపిఐటిఎ జిల్లా మేనేజర్ అనిల్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

'ఆర్ఎస్ఆర్'లో మీట్ -2023

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఆర్ఎస్ఆర్ అలుమ్ని మీట్ 2023 ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి వి ఎస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం అలుమ్ని కోఆర్డినేటర్ డాక్టర్ ఐ.మాల్యాద్రి రెడ్డి, అలుమ్ని ఆఫీస్ బేరర్స్ అశోక్ రెడ్డి, ధీరజ్ సింగ్, మోహన్ రెడ్డి, సౌమ్య రత్నం, హరికృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. అల్యుని కోఆర్డినేటర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి అలుమ్ని పూర్వ విద్యార్థులు దాదాపుగా 95 మంది వరకు విచ్చేసి వాళ్ళ వాల్యుబుల్ సమాచారాన్ని జూనియర్ విద్యార్థులతో పంచుకోవడం ఆనందంగా ఉందని, ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో చదివిన విద్యార్థులు ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, అమెరికా వంటి దేశాలలో హైపొజిషన్లో ఉన్నట్లు కూడా తెలిపారు. కార్యక్రమంలో అలుమ్ని విద్యార్థులు మాట్లాడుతూ కళాశాల కోసం వారి శక్తి మేరకు నాలెడ్జ్ అవేర్‌నెస్, ట్రైనింగ్ అండ్ డెవలప్‌మెంట్ సౌకర్యాలను ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ అధికారి ఎ.మహేష్ రెడ్డి, పరిపాలనాధికారి ఆర్ వి రమణారెడ్డి, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'జగనన్న సురక్ష'

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని రేవూరు గ్రామ సచివాలయంలోని రేవూరు, ఇసుకపల్లి గ్రామపంచాయతీలలో డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీలో 50 కుటుంబాలకు ఎఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పి, ఆశా వర్కర్లు, ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. 30వ తేదీ జరగబోవు మెడికల్ క్యాంపు నందు హాజరు కావాల్సిందిగా వారికి తెలియజేశారు. రెండు గ్రామ పంచాయతీల సంబంధించిన వలంటీర్స్ పంచాయతీ కార్యదర్శి శ్రావణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం జక్కపల్లి గూడూరు సచివాలయం పరిధిలోని ఎబికండ్రిగ పంచాయతీలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపిడిఒ వెంకట సుబ్బారావు శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు, డాక్టర్లు ప్రతి ఇంటికి వెళ్లి పరీక్షలు నిర్వహించాలన్నారు. స్వయంగా తనిఖీ చేసి పలు సూచనలు జారీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఎఎన్ఎంలు సైరాబాను, సలోమి, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : మండలంలోని అన్నారెడ్డిపాలెం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న ఇంటింటి సర్వే ను జెడ్‌పి సిఇఒ చిరంజీవి, డిపిఒ సుస్మితా రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ గోపి, డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, ఇఒపిఆర్‌డి రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ తెలిపారు. శనివారం మండలంలోని రావులకొల్లు గ్రామంలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంటింటా సర్వే కార్యక్రమాన్ని ఎంపిడిఒ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది ప్రతి గృహాన్ని సందర్శించాలని, ప్రభుత్వం సూచించిన విధంగా అవసరమైన పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో మహిమలూరు వైద్యాధికారిణి డాక్టర్ అనూష, ఇఒపిఆర్‌డి ఉషారాణి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

విశ్వకర్మ జయంతి జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-కావలి : విశ్వకర్మ జయంతిని జయప్రదం చేయాలని కావలి పట్టణ, మండలం విశ్వబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు పుత్తూరు సుధాచారి పిలుపునిచ్చారు. శనివారం మాట్లాడుతూ కావలి పట్టణంలోని విశ్వబ్రాహ్మణ భవనంలో ఆదివారం కావలి పట్టణం, మండల విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న విశ్వకర్మ పరమేశ్వరి జయంతి వేడుకలు జరుపుకోవడం అనివార్యంగా వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు పుత్తూరు సుధాచారితో బాటు ప్రధాన కార్యదర్శి తల్లం నరేంద్రాచారి, కోశాధికారి అన్నవరపు శ్రీనివాసాచారి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ప్రజాశక్తి-మర్రిపాడు : ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధితునికి మంజూరైన రూ.6లక్షల సిఎం సహాయనిధి చెక్కును ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి శనివారం మండలంలోని బ్రాహ్మణపల్లిలోని ఆయన నివాసంలో అందచేశారు. ఆత్మకూరు మండలం బోయలచిరువెళ్ల గ్రామానికి చెందిన రావూరు ఆదిరెడ్డి అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులతో ఉన్న తనకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థికసాయం అందించాలని ఎంఎల్ఎ దృష్టికి మండల నాయకులతో కలసి విన్నవించారు. వెంటనే స్పందించిన ఆయన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి బాధితుడు రావూరు ఆదిరెడ్డి పరిస్థితిని వివరించి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.6లక్షలు మంజూరు చేయించారు. ఆ నిధుల చెక్కును బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అందరికీ వైద్యం అందిస్తున్నారని తెలిపారు. ఇటీవల ప్రారంభించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకున్నారన్నారు. అంతేకాక ఆరోగ్యశ్రీ పథకం వర్తంచని ఇలాంటి బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అందచేస్తూ వారిని ఆదుకుంటున్నారన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు చేసిన సిఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి, మంజూరుకు కృషి చేసిన ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డికి బాధితుడు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఓజోన్‌పొర పరిరక్షణ దినోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు : అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవాన్ని బి.వి.నగర్‌లోని కెఎన్ఆర్ నగర పాలక ఉన్నత పాఠశాల అసోసియేట్ ఎన్‌సిసి ఆఫీసర్ గుండాల నరేంద్ర బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. 10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్‌సిసి లెఫ్టినెంట్ కమాండర్ వినయ్ రామచంద్రన్ ఆదేశాల మేరకు ముత్తుకూరు మండలంలోని కృష్ణాపట్నం సముద్ర తీర ప్రాంతంలోని పరిసరాలను ఎన్‌సిసి కేడేట్లు శుభ్రపరచారు. ఈ సందర్భంగా నరేంద్రబాబు మాట్లాడుతూ నిత్య జీవితంలో మనంవాడే ప్లాస్టిక్ వస్తువుల వల్ల, ఏసీలు అత్యధిక వాడకం వల్ల ఫ్లోరో క్లోరో కార్బన్ వాయువులు ద్వారా కాలుష్యం విపరీతంగా పెరిగి సూర్యుని నుంచి వచ్చే అతినీల లోహిత కిరణాల నుంచి మానవాళికి రక్షణ కవచంలా ఉండే ఓజోన్ పొరకు రంధ్రాలు పడి పాలు వ్యాధుల పాలు కాకుండా వాహనాల వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించి వాడడం వల్ల ఇంధన వాడకాన్ని తగ్గించవచ్చున్నారు. ప్లాస్టిక్ సంచులు బదులు గుడ్డ సంచులు వినియోగించాలని పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని తెలిపారు. ప్రతిపౌరుడు విధిగా మొక్కలను నాటాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ హైస్కూల్, వెంగళరావు నగర్, ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాల ఎన్‌సిసి ఆఫీసర్లు సివి నాగరాజు, పెంచలయ్య, శివ ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ ఇఇ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-కోవూరు : కోవూరులోనే విద్యుత్ శాఖ ఇఇ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. కోవూరు నేతాజీ నగర్‌లోని విద్యుత్ కార్యాలయంలో శనివారం తొలి ఈ ఇఇగా విజయ్ కుమార్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ప్రజలకు నిరంతరం విద్యుత్ అందించేందుకు తమ సిబ్బందితో కలిసి కృషి చేస్తామన్నారు.

సాహో ఫౌండేషన్ ప్రారంభం

మాట్లాడుతున్న సంస్థ చైర్మన్ నాగేశ్వరరావు

ప్రజాశక్తి-మర్రిపాడు

స్థానిక మండల కేంద్రంలో తల్లి లేదా తండ్రి, తల్లిదండ్రులు ఇద్దరు లేని విద్యార్థులకు సహాయం అందించాలనే ఉద్దేశంతో నిష్ బిట్ సాఫ్ట్‌వేర్ కంపెనీ అధినేత పడచల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం సాహో ఫౌండేషన్ అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధినేత నాగేశ్వరరావు మాట్లాడుతూ తాను చిన్న వయసు లోనే తండ్రిని కోల్పోయి ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొని జీవితంలో స్థిరపడ్డానని, తనలా తల్లిదండ్రులు లేని విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే సంకల్పంతో తన తల్లి సుబ్బమ్మ ఆశయం మేరకు సాహో ఫౌండేషన్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ ఫౌండేషన్ ద్వారా తల్లి లేదా తండ్రి, తల్లిదండ్రులు ఇద్దరు లేని విద్యార్థులకు వారి చదువు పూర్తయి, జీవితంలో స్థిరపడే వరకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రాబోయే రోజుల్లో ఈ ఫౌండేషన్ సేవలను జిల్లా స్థాయికి విస్తరిస్తామన్నారు. ఎంఇఒ నజీర్‌బాషా మాట్లా డుతూ తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపడం కోసం ఈ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేయడం శుభ పరిణా మమని, ఈ ఫౌండేషన్ సేవలను ఉపయోగించు కొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి లక్ష్మీదేవి, ఎంఇఒ-2 ధనలక్ష్మి, విశ్రాంత షార్ అసోసియేట్ డైరెక్టర్ సుబ్బారావు, ఎపిజిబి విశ్రాంత జోనల్ ఆఫీసర్ రమేష్, విశ్రాంత బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటస్వామి, విశ్రాంత ఎంఇఒ జొన్నా సత్యనారాయణ, విశ్రాంత ప్రధానోపాధ్యా యురాలు ముక్కు ప్రమీల, మాజీ మండల పరిషత్ అధ్యక్షులు కటారి రమణయ్య, మాజీ మండల కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హనుమంత రాజు, ఎపి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి, మండలంలోని పలు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, మాధవరావు, పద్మలత, సుబ్రమణ్యం, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి, సాహో ఫౌండేషన్ సభ్యులు కలిశెట్టి రాజేంద్ర కుమార్, కర్యావుల రమణయ్య, గంగాధర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

'శ్రీ చైతన్య'లో ప్లేస్‌మెంట్ డ్రైవ్

ప్రజాశక్తి-కావలి

కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో శనివారం క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ క్యాంపస్ ప్లేస్‌లో "స్నోవాసిస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్" కంపెనీ కళాశాలలో ఉన్న యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి నిర్ణయించుకున్నారు. ఈ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్‌లో డిగ్రీ చదివిన నిరుద్యోగ యువత దాదాపు 137మంది పాల్గొన్నారు. వీరిలో 21వ మంది ఉద్యోగ అవకాశాలు పొందారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణంలో అభినందన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో చదివిన విద్యార్థులకు ఉన్నతమైన విద్యతోపాటు కళాశాల విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించడం వల్ల ఇంతటి విజయం సాధించ గలుగుతున్నామని తెలియజేశారు. కళాశాల డైరెక్టర్

పి.జానకిరామ్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు ఉపాధి కల్పించడం మా వంతు బాధ్యతగా చేయడం మాకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్ పి.వి.రావు, ఎం.రవికాంత్, కంపెనీ హెచ్.ఆర్. ఎన్.శివ కిషోర్, కళాశాల ప్లేసెమెంట్ ఆఫీసర్ ఎ.మహేష్, జి.పెంచలయ్య, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.వి.సాయితేజ, ఫిజికల్ డైరెక్టర్ తిరుపాల్, కళాశాల సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు.

కుస్తీ పోటీలకు బాలికలు ఎంపిక

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలలో బట్టేపాడు జెడ్‌పిహెచ్ఎస్ బాలికలు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకటనలో తెలియజేశారు. సెప్టెంబరు 15న నెల్లూరులోని ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన స్కూల్ గేమ్స్ జిల్లాస్థాయి కుస్తీ పోటీలలో అండర్-14 విభాగంలో ఎస్‌కె హసీనా 8వ తరగతి, ఎస్.మీనాక్షి 6వ తరగతి, అండర్-17 విభాగంలో ఎ.అర్చన 9వ తరగతి విజయం సాధించారు. వీరు రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. సెప్టెంబర్ 21, 22, 23 తేదీలలో కృష్ణాజిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు. వ్యాయామఉపాధ్యాయులు కే.వెంకట కృష్ణయ్య, ప్రధానోపాధ్యాయులు పెంచలయ్య, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

'సక్షం' సేవలు వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-కావలి

"సక్షం" అందిస్తున్న నిస్వార్థ సేవలు దివ్యాంగ సోదరులు వినియోగించుకోవాలని కావలి రెవెన్యూ డివిజన్ అధికారి వి.కె.శీనానాయక్ పిలుపునిచ్చారు. శనివారం "సక్షం" సభ్యులు ఆర్‌డిఒ కార్యాలయంలో 3 చక్రాల కుర్చీలను అందజేశారు. రెండు చక్రాల కుర్చీలు తమ సమస్యల పరిష్కారం కోసం ఆర్‌డిఒ, తహశీల్దార్ కార్యాలయంకు వచ్చే నడవ లేని వృద్ధులు, దివ్యాంగుల కోసం మరొక చక్రాలకుర్చీ రెండు కాళ్లు లేని కందుకూరు అజయ్ కుమార్‌కు ఇచ్చారు. ఈ సందర్భంగా "సక్షం" జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ కె.మాధవ రెడ్డి మాట్లాడుతూ సంబంధిత అధికారులు కోరితే పట్టణంలోని అన్నీ ప్రభుత్వ కార్యాలయాలకు చక్రాల కుర్చీలు అందజేస్తామన్నారు. తహశీల్దార్ మాధవరెడ్డి మాట్లాడుతూ సక్షం సేవలు అభినందనీయ మన్నారు. ఈ చక్రాల కుర్చీలను ఉలవపాళ్ల తెలుగు బాప్టిస్ట్ సంఘం సమకూర్చగా, రెడ్‌క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, సక్షం జిల్లా కార్యవర్గ సభ్యులు మంగళగిరి వేణుగోపాలరావు, పట్టణ కార్యదర్శి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

విట్స్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-కావలి : స్థానిక విట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ (లోక్ అదాలత్) ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జీ ఎం.శోభ అధ్యక్షత వహించి మాట్లాడుతూ కాలేజీలలో రాగింగ్ లాంటి కార్యక్రమాలు ఉండకూడదని స్నేహ పూర్వకంగా ఉండాలి, జూనియర్, సీనియర్ అనే వ్యత్యాసం లేకుండా ఒకరి నొకరు పోటీపడి బాగా చదువుకుని భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు పొంది ఉన్నత స్థాయి చేరుకోవాలన్నారు. ఒక విద్యార్థి మరొక విద్యార్థిని అవహేళన చేయడం, మనసులను గాయపరచడం హింసలకు గురిచేయడం వంటి కార్యకలాపాలు చేయకూడదన్నారు. న్యాయవాది, లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయి ప్రసాద్ మాట్లా డుతూ కాలేజీలలో అవహేళనలు, ఈవ్‌టీజింగ్ వంటి వాటిని పారదోలి ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సురేష్‌బాబు, ఎన్ఎస్ఎస్ అధికారి ఐ.మధుకర్, న్యాయవాది అభిసాగర్, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమ కోసమే వెల్ఫేర్ బోర్డు

ప్రజాశక్తి-నెల్లూరు

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసమే పోరాటాలు చేసి వెల్ఫేర్ బోర్డును సాధించుకున్నామని సిడబ్ల్యుఎఫ్ఐ జాతీయ నాయకులు అన్నారు. గురువారం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పరిరక్షణలో భాగంగా నగరంలో కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ కమిటీ 69వ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాలు డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరుగుతుండగా ప్రారంభోత్సవ సభను, భవన నిర్మాణ కార్మికుల మహ ప్రదర్శనను భారీ స్థాయిలో నిర్వహించారు. ఈ సమావేశాలకు పలు రాష్ట్రాల నుంచి ప్రముఖులు విచ్చేశారు. ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ భారీ స్థాయిలో అక్రమాలు జరిగాయంటూ టిడిపి నాయకులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సిఐడి అధికారులు అరెస్టు చేశారు. తమ నాయకుడిని అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని టిడిపి రాష్ట్ర నాయకత్వం ఆ పార్టీ జిల్లా స్థాయి నాయకులకు పిలుపునిచ్చింది. రాష్ట్ర నాయకులు పిలుపు నివ్వకముందే జిల్లా టిడిపి నాయకులు తమదైన శైలిలో నగరంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అంతే కాకుండా బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ బంద్‌ను భగ్నం చేసేందుకు ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరావు ఉన్నతాధికారుల సూచనల మేరకు జిల్లా అంతటా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ప్రకటన చేశారు. అదే విధంగా టిడిపి నాయకులను మూడు రోజుల పాటు హౌస్ అరెస్టులకు పాల్పడ్డారు. కొందరు నాయకులు పోలీసుల కళ్లుగప్పి నగరంలోని జిల్లా టిడిపి కార్యాలయానికి చేరుకొని రిలే నిరాహారదీక్షల్లో పాల్గొన్నారు. అంతటితో టిడిపి నాయకులు ఆగకుండా పోస్టు కార్డు ఉద్యమానికి పిలుపునిచ్చారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ సమావేశాలకు 29 రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు హాజరుకానున్నారు. నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ తిరిగి వైసిపి తీర్థం తీసుకొని రూరల్ నియోజకవర్గ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి షాక్ ఇచ్చింది. వైసిపిని విబేధించి పార్టీకి దూరంగా అడుగులు వేసిన ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వెంటనే తన పయనం అంటూ మాట్లాడిన మేయర్ కొద్దినెలలకే తాను తీసుకున్న నిర్ణయం తప్పు అని తిరిగి వైసిపిలోనే కొనసాగుతానని, వైసిపి రాష్ట్ర నాయకులకు వేడుకుంది. రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కలిసి వస్తున్న వారిని విభేదించడం మంచిది కాదన్న కారణంగా రాష్ట్రనాయకుల సూచనల మేరకు మేయర్ దంపతులకు వైసిపి కండువా కప్పి పార్టీలోకి జిల్లా నాయకులు సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం 15వ తేదీ నుంచి జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సచివాలయాల సిబ్బంది సహకారంతో వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజలకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించే కార్యక్రమంలో తలమునకలవుతున్నారు.

వీక్షణం

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గ టిడిపి కార్యాలయం వద్ద శనివారం రిలే నిరాహార దీక్షలు నాల్గవ రోజుకు చేరుకున్నాయి. ముందుగా సమీపంలోని సాయిబాబా దేవాలయంలో స్వామివారికి వెండి పూల పూజ నిర్వహించి, చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండే విధంగా వారి కుటుంబ సభ్యుల పేర్లపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నియోజవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో అల్లూరు మండల, పట్టణ పార్టీ శ్రేణులు దీక్షలో కూర్చున్నారు. మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా శనివారం దీక్షలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వందలాదిగా తరలివచ్చారు. అక్రమంగా అరెస్టు చేసిన బాబుని వెంటనే విడుదల చేయాలని ఉద్ఘాటించారు. సీనియర్ నాయకులు డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు మాలేపాటికి సంఘీభావం తెలియజేస్తూ దీక్షలో కూర్చున్నారు. అధిక సంఖ్యలో పాల్గొన్న టిడిపి శ్రేణుల నినాదాలతో కార్యాలయ ప్రాంగణం దద్దరిల్లింది. "తాను సైతం - బాబు కోసం" అనే బోర్డును ఏర్పాటు చేసి అందులో సంతకాలు చేశారు. ఈ సందర్భంగా బీద గిరిధర్, అబ్బర్వర్ సురేంద్ర మాట్లాడారు. నాయకులు గుత్తికొండ కిషోర్, మన్నవ రవిచంద్ర, మంచాల ప్రసాద్, పోతుగంటి అలేఖ్య, శ్రీకాంత్, తటవర్తి వాసు, చంద్రశేఖర్, మొగిలి కల్లయ్య, బూచి రవియాదవ్, కమతం బలరాం, కుల్లూరు అశ్విని తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని విడుదల చేయాలని ఎటువంటి ఆధారాలు లేకుండా అరెస్టు చేశారని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని శనివారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఇందుకూరుపేట మండల కమిటీతో కలిసి రిలే నిరాహార దీక్ష చేసి అనంతరం కాగడాల ర్యాలీ చేపట్టారు. వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, చెముకుల కృష్ణ చైతన్య, ఇంతా మల్లారెడ్డి, బాలరవి, నాటకరాణి వెంకట్, యాకసిరి రమణమ్మ తదితరులున్నారు.

In the court of the Senior Civil Judge, Gudur
H.M.O.P.No: 200 /2022
Yeturu Madhavi ... Petitioner
And
Vallaturu Venkata subba Naidu @ Venkata Subbaiah ... Respondent
Notice to Respondent
Vallaturu Venkata subba Naidu, @ Venkata Subbaiah, Son of **Subba Rao,** C/o Munirathnam Naidu, Residing at Gummalla Dibba Village, Kovur Post and Mandal, SPSR Nellore District.
పై నెంబరు కేసులో పిటిషనరు మీ మీద పై వారి కోర్టులో విడాకులు కోరుతూ **H.M.O.P.No.200/2022** పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే19-10-2023దికి** వాయిదా వేసియున్నారు. కావున వాయిదారోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
బోమిడి సంజీవయ్య, బి.ఎ., బి.ఎల్.,
పిటిషనరు తరపు అడ్వకేట్, గూడూరు.
సెల్: **94403 77805**

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE : GUDUR
H.M.O.P NO: 269 / 2022
Palepu Gopal ... Petitioner
And
Palepu Venkataramanamma ... Respondent
Notice to Respondent
Palepu Venkataramanamma, Wife of **Palepu Gopal,** Daughter of Veluturu Venkaiah, C/o Aims English Medium School, Narukuru Centre, Thotapalli Mandal, SPSR Nellore District.
పై నెంబరు కేసులో పిటిషనరు మీ మీద పై వారి కోర్టులో కాపురానికి రమ్మని కోరుతూ **H.M.O.P.No. 269/2022** పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే13-10-2023దికి** వాయిదా వేసియున్నారు. కావున వాయిదారోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
బోమిడి సంజీవయ్య, బి.ఎ., బి.ఎల్.,
పిటిషనరు తరపు అడ్వకేట్, గూడూరు.
సెల్: **94403 77805**

మహారాజశ్రీ రెండవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో ఒంగోలు
MVOP No: 240/2022
Between
ఈదర శ్రీనివాసరావు ...... పిటిషనర్
వర్సెస్
జి.విద్యాసాగర్ అండ్ 2ఆదర్స్ ... రెస్పాండెంట్స్
To
G.విద్యాసాగర్ తండ్రి బాలకోటయ్య
డోర్ నెంబర్1-11, శ్రీ కల్లూరి ప్రశాంతి నగర్
వలేటివారిపాలెం(పోస్ట్) కందుకూరు మండలం
ప్రకాశం జిల్లా, ప్రస్తుతం నెల్లూరు జిల్లా
డ్రైవర్ ఆఫ్ బస్ బేరింగ్ నెంబర్
AR 01J3336
పై నెంబర్ గల కేసును పిటిషనర్ నష్ట పరిహారం నిమిత్తం దాఖలు చేయగా మీకు కోర్టు ద్వారాను, పోస్టల్ ద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పంపినను మీకు ముట్టనందున కాలయాపన చేయుచున్నందున పై కోర్టు వారు పేపర్ ప్రకటన ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు కావున మీరు తేది 29.09.2023 న ఉదయం 10.30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట మీరు గాని లేదా మీ లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచు కొనగలరు లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించదురని ఇందుమూలంగా తెలియజేయడ మైనది
// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //
వాయిదా తేది : **29.09.2023** ఇట్లు
వేముల వెంకట పవన్‌కుమార్
న్యాయవాది జిల్లా కోర్టు ఎదురుగా,ఒంగోలు
సెల్ : **9885384348**